మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం
21 నవంబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

భారత రాజ్యాంగ దినోత్సవ సదస్సును జయప్రదం చేయండి.

- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ.

ఖమ్మం నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం రూపుదిద్దుకోవడానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని, ఎన్ని ప్రభుత్వాలు మారిన పూర్తిస్థాయిలో రాజ్యాంగం అమలు కావడం లేదని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు, దళితరత్న, డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, భారత రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలుపరిచేందుకు, రాజ్యాంగ హక్కులు కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని వారిపై దేశద్రోహం కింద కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో





నవంబర్ 26న ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్లో భారత రాజ్యాంగ దినోత్సవ జిల్లా సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్, సంఘం వ్యవస్థాపకులు జన్ను కనకరాజు మాదిగ,రాష్ట్ర నాయకులుహాజరవుతున్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి మేధావులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దుప్పెల్లి శ్రీను మాదిగ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మునగలేటి వీరస్వామి మాదిగ,ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జి పిల్లిగుండ్ల ముత్తయ్య మాదిగ, పాలేరు నియోజకవర్గ ఇంచార్జి బొడ్డు గురువయ్య మాదిగ, ఖమ్మం కార్పొరేషన్ ఇంచార్జి రాయల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ కో-ఇంచార్జి కొండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి.

కారేపల్లి నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

విద్యార్థులు పాఠశాలల్లో విద్యతోపాటు క్రీడా రంగాల్లో తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలని ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం ఫిరంగి అన్నారు. మండల పరిధిలోని శాంతినగర్ ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైరా, ఖమ్మం డివిజన్ల పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ఏహెచ్ఎస్ ఉసిరికాయలపల్లి పాఠశాలలో క్రీడా పోటీలను ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం. ఫిరంగి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. డివిజన్ కన్వీనర్ బి ధర్మ అధ్యక్షత జరిగిన సమావేశంలో జిల్లా అధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, జట్టు ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.వైరా/ఖమ్మం ఏ టి డి ఓ జిరమేష్ మాట్లాడుతూ నవంబర్ 27న ఐటీడీఏ





భద్రాచలం స్థాయిలో నిర్వహించనున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలలో ఖమ్మం జిల్లా విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఎంపికయ్యేలా తమ ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు.ఏసీఎమ్ఓ రాములుమాట్లాడుతూ విద్యార్థులు క్రీడా పోటీలలో స్నేహపూర్వక వాతావరణంలో పాల్గొంటూ క్రీడాస్ఫూర్తిని చాటాలని సూచించారు. హలో ఐటీడీఏ భద్రాచలం స్పోర్ట్స్ అధికారి మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో ఖమ్మం జిల్లా విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని, ఈ సంవత్సరం కూడా మరింత మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ క్రీడా పోటీలు రెండు రోజులపాటు కొనసాగనున్నాయి. నవంబర్ 20న బాలురకు, నవంబర్ 21న బాలికలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో మూలపోచారం ప్రధానోపాధ్యాయులు నాగరాజు, డిప్యూటీ వార్డెన్ గోపి, ఉపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం సందర్శించిన ఐటీడీఏ పీవో బి రాహుల్.

- ఆదివాసి కుటుంబాలకు తప్పనిసరిగా జాబ్ కార్డు అందించాలి.

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు చేయాలి.

- ప్రైమరీ పాఠశాల పిల్లలకు తప్పనిసరిగా వారిదీ పుస్తకం లోని అంశాలు తెలిసేలా ఉపాధ్యాయులు బోధించాలి.

దుమ్ముగూడెం నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

వి బి రాంజీ పథకం ద్వారా ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజనులు తప్పనిసరిగా వారి గ్రామాలలోని పంట పొలాలలో మరియు గ్రామంలో ఇతర పనులు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వి బి రాంజీ పథకం క్రింద సంబంధిత అధికారులు వారికి పనులు కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో క్షేత్రస్థాయిలో గిరిజన రైతుల పంట పొలాలలో స్వయంగా నడుచుకుంటూ వెళ్లి వి బి జి రామ్ జి పథకం ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, వి బి జి రామ్ జి క్షేత్రస్థాయిలో విధి విధానాలు గ్రామపంచాయతీలో జరిగిన పనుల వివరాలు, కూలీల హాజరు, వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక కింద పనుల గుర్తింపు ప్లాన్ మరియు ఇతర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనులు వి బి జి రాంజీ పథకం కింద వివిధ రకాల పనులు చేసుకొని ఆర్థికంగా వెసులుబాటు కల్పించుకోవచ్చని అందుకు తప్పనిసరిగా వారికి పనులు కల్పించాలని, జాబ్ కార్డు ఉన్నవారు అందరికీ స్కీమ్ వర్తించేలా చూడాలని, అలాగే రైతులు వారి పంట పొలాలలో గెట్లు వేసుకోవడం ఇతర ఫామ్ పాండు నిర్మాణం చేసుకోవడం వంటి పనులు చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు.

అనంతరం కమలాపురం గ్రామంలోని కోరం రాజేష్ పొలంలో వి బి జి రాంజీ పథకం కింద నిర్మాణం చేపడుతున్న ఫామ్ పాండ్ మరియు ఎంపీపీ ఎస్ పాఠశాలకు వెళ్లే ఫార్మేషన్ రోడ్డు మరియు ట్రైన్ ఎండ్ సోఫిట్ నిర్మాణం పనులను





పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్లగూడెంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎనిమిదవ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు వారధి పుస్తకానికి సంబంధించిన సామర్థ్యాలను ఉపాధ్యాయుల బోధనను విద్యార్థులతో పాటు కూర్చొని పరిశీలించారు. వారధి పుస్తకంలోని ఇంగ్లీష్ గణితం సామర్థ్యాలు పరిశీలించి విద్యార్థుల యొక్క ప్రగతి వారది పుస్తకంలోని అంశాలు ఆశించిన స్థాయిలో లేనందున ఉపాధ్యాయులకు పలు సూచనలు అందిస్తూ ప్రతిరోజు తప్పనిసరిగా వారధి పుస్తకంలోని కాంపిటిటివ్ పరీక్షలకు సంబంధించిన అంశాలు పిల్లలకు తప్పనిసరిగా బోధించాలని అన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం, ఎస్సీఈఆర్పిలు వారధి పుస్తకంలోని అంశాలు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించేటప్పుడు విద్యార్థుల యొక్క స్పందనను గమనించాలని, ప్రతిరోజు ఉపాధ్యాయులు వారధి పుస్తకం యొక్క అంశాలు విద్యార్థులకు తెలుపుతున్నది లేనిది పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్, ఏవో నవీన్ కుమార్, ఈజీఎస్ ఏపీవో సుకన్య, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, సర్పంచ్ టి ఏ వెంకటేష్, ఎఫ్ ఏ వెంకటేష్, ఏ జి హెచ్ ఎస్ హెచ్ఎం సోమశేఖర్, ఎస్సీ ఆర్ పి లు విటల్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కథా చిత్రం నేనూ నా లల్లీ.

- డిశెంబర్ 11న థియ్యటర్లలో విడుదల.

- సినిమా హీరో, నిర్మాత, దర్శకులు ఎన్ఎన్ఆర్ చౌదరి

చిత్ర పోస్టర్ ఆవిష్కరణ.





ఖమ్మం నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి: కుటుంబ విలువలు, మానవ సంబంధాలు, స్వచ్ఛ రాజకీయాలు ప్రధాన ఇతివృత్తంగా నేనూ నా లల్లీ సినిమాను నిర్మించినట్లు ఆ చిత్ర నిర్మాత, హీరో, దర్శకులు ఎన్ఎన్ఆర్ చౌదరి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చిత్రం డిశెంబర్ 11న థియ్యటర్లలో విడుదల కానుందని, ప్రేక్షక దేవుళ్లు ఆదరించాలని కోరారు. తప్పకుండా చిత్రం ఘన విజయంసాధిస్తుందని తెలిపారు. ఇప్పటికే తాను రెండు చిత్రాలు నిర్మించానని, ఇది మూడో చిత్రమని తెలిపారు. ఓ సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన తాను సినిమాపై ఫ్యాషన్తో హైదరాబాద్ వెళ్లినట్లు తెలిపారు. ఇన్స్టిట్యూట్లో సినిమా కోర్సు చేశానని తెలిపారు. తక్కువ బడ్జెట్తో రూపొందించినా సినిమా రష్ మాత్రం క్లాస్టీగా, నైపుణ్యంగా వచ్చిందన్నారు. చిత్రంలో పాటలు అందరినీ ఆకట్టుకుంటాయని, సంగీత దర్శకుడు మంచి ట్యూన్స్ ఇచ్చారనితెలిపారు. డైలాగులు బాగున్నాయని, సినిమాటోగ్రఫీ అద్భుతంగా వచ్చిందని తెలిపారు. తప్పకుండా ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. అందరూ ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం సినిమా పోస్టర్ను ఆవిష్కరించి, ట్రైలర్ను లాంచ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు తాతా శ్రీనివాసరావు, ఏపూరి లక్ష్మీనారాయణ, నామా పురుషోత్తం, ఉత్కంఠం శ్రీనివాస్ పాల్గొన్నారు.

శాంతినగర్ పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు జిల్లా విద్యాశాఖాధికారికి ఆహ్వానం.



ఖమ్మం నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

ఖమ్మం నగరంలోని చారిత్రక ప్రభుత్వ మల్టీపర్పస్ హైస్కూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాంతినగర్ శతాబ్ది ఉత్సవాలకు జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపాబాలానందం, ఉపాధ్యాయులు శ్రీ బి. రవి, పూర్వ విద్యార్థులు పాశం బ్రహ్మారెడ్డి, దేవరకొండ నాగభూషణం తదితరులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి పాఠశాల వందేళ్ల చారిత్రక ప్రస్థానం, విద్యా సేవలు, వివిధ దశల్లో సాధించిన ప్రగతి, వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన ఘనత గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. 1927 లో ప్రారంభమై నేటి వరకు నిరంతరాయంగా విద్యా సేవలందిస్తున్న ఈ చారిత్రక విద్యాసంస్థ ప్రస్థానాన్ని తెలుసుకుని ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.శతాబ్ది ఉత్సవాలను నిర్వహించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సమష్టిగా చేస్తున్న కృషిని అభినందించారు. వందేళ్ల విద్యా వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేస్తూ, పాఠశాల అభివృద్ధికి శాశ్వత గుర్తింపు కల్పించేలా ఈ వేడుకలు నిలవాలని ఆకాంక్షించారు.ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న శతాబ్ది మహోత్సవాలు పాఠశాల చరిత్రలో ఒక అపురూపమైన మైలురాయిగా నిలవనున్నాయని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

ఏకాదశి పర్వదినం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు.



ఖమ్మం నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి: ఖమ్మం నగరంలోని కాల్వ ఒడ్డున ఉన్న శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, వేదమంత్రోచ్చారణల నడుమ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలను భక్తులు సామూహికంగా ఆచరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందారుభక్తి భావంతో నిర్వహించిన ఈ వ్రత కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో పులకించిపోయింది. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

నారాయణ పాఠశాల విద్యార్థులకు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాల పంట.





ఖమ్మం నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి: 5వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్,2026 పోటీలలో నారాయణ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 10 పతకాలు సాధించారు.2026 నవంబర్ 15న హన్మకొండ జిల్లా కాజీపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ అక్షర హైస్కూల్‌లో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు పి. అక్షిత్, ఎం. దేవాన్ష్ రామ్, బి దయాన అద్వైత సిల్వర్ మోడల్ సాధించినవారు. జైత్ర యాదవ్, రిషిత, జయదేవ్, సత్య సందేశ్, కార్తికేయ, నరేన్ చౌదరి, సాయి సుదీక్ష ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులను ఏజీఎం. రాంకీ, ఆర్.ఐ క్రాంతి కుమార్ అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. విద్యార్థులు విజయంపై కరాటే కోచ్ ఉపేందర్ మరియు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పోలంపల్లిలో ఐటిడిఏ ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపనలు



కారేపల్లి నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

మండల పరిధిలోని పోలంపల్లి పంచాయితీలో మంజూరైన ఐటీడీఏ ఇందిరమ్మ ఎండను పోలంపల్లి గ్రామ సర్పంచ్ ధరావత్ హేమలత బాలాజీ పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ డిసిసి కార్యదర్శి ధరావత్ బద్రునాయక్ తో కలిసి 10 గృహాల శంకుస్థాపన కార్యక్రమము శుక్రవారం నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రజా పాలనలో పేదలకు కూడు గూడు కల్పించడమే ఇందిరమ్మ రాజ్యం యొక్క ముఖ్య ఉద్దేశమని గ్రామంలో ఇల్లు లేని వారు అంటూ ఉండకూడదని ఇందిరమ్మ కలను నిజం చేయుటకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కృషితో మరిన్ని ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయించి పంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే విధంగా కృషి చేస్తామని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగ్లోత్ సర్వన్ వార్డు సభ్యులు రమేష్ లావణ్య సంపత్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ కళ్యాణ్ రాందాస్ భూక్యబద్రు లక్ష్మణ్ వినాయక్ భీముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అందించాలి.

దమ్మపేట నవంబర్ 20 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:



దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో అశ్వారావుపేట నియోజకవర్గ తొలి నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఈ పథకంలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో తొలి నమోదు కార్యక్రమాన్ని దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గ్రామానికి చెందిన చిలకా లక్ష్మీదేవి పేరుతో తొలి ఆన్‌లైన్ నమోదును స్వయంగా ప్రారంభించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఎవరూ మిగిలిపోకుండా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పథకం వివరాలను తెలియజేసి నమోదు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ , పిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సత్యప్రసాద్, రవీంద్ర రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళీ, రవికుమార్, స్థానిక సర్పంచ్ శ్రీనివాసరావు, కుంపటి వేణు తదితరులు పాల్గొన్నారు.

నునావత్ లక్ష్మీ ప్రవళిక కు మెడికల్ కాలేజీలో పీజీ సీటు.

కామేపల్లి నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:



కామేపల్లి మండలం నెమలిపురి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న నునావత్ వెంకన్న కుమార్తె నునావత్ లక్ష్మీ ప్రవళిక కు ప్రతిష్టాత్మక మెడికల్ కాలేజీ లో పీజీ సీటు రావడం జరిగింది
.తెలంగాణ రాష్ట్రంలో మొదటి ర్యాంక్ లో ఉన్న గాంధీ మెడికల్ కాలేజీలో పీజీ లో ఎంఎస్ ఆర్థోపెడికల్ లో సీటును లక్ష్మీ ప్రవళిక సాధించారు. గిరిజన ప్రాంతానికి చెందిన గిరిజన బిడ్డ చిన్నప్పటి నుండి వైద్య విద్యపై మక్కువతో ఎంతో కష్టపడి పీజీ ఆర్థో లో సీటు సాధించడం గొప్ప విజయం గా భావిస్తున్నారు. సీటు సాధించడం తన తల్లిదండ్రులు కృషి వలన జరిగిందని ప్రవళిక శుక్రవారం పేర్కొన్నారు. కాగా ఈ సందర్భంగా ప్రవళికను కాలనీవాసులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించి ఆమె ప్రతిభను ప్రశంసించి శుభాకాంక్షలు తెలిపారు.

పక్షవాతంపై అప్రమత్తతే ప్రాణరక్షణకు మార్గం.

- అత్యాధునిక స్ట్రోక్ చికిత్సతో మెరుగైన వైద్య సేవలు.
- మలక్‌పేట్ యశోదా ఆసుపత్రిలో రక్తపు గడ్డను కరిగించే చికిత్సతో పాటు మెకానికల్ థ్రాంబెక్టమీ అందుబాటు.

ఖమ్మం నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

చేయి, కాలు ఒక్కసారిగా బలహీనపడుతున్నాయా మాట తడబడుతోందా ముఖం ఒకవైపుకు వాలిపోతోందా అయితే నిర్లక్ష్యం చేయవద్దు అవి పక్షవాతం స్ట్రోక్ హెచ్చరిక సంకేతాలు కావచ్చు. స్ట్రోక్ అనేది అత్యవసర వైద్య పరిస్థితి కావడంతో ప్రతి నిమిషం ఎంతో విలువైనదని, లక్షణాలు కనిపించిన వెంటనే బాధితులను సమీపంలోని సమర్థవంతమైన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రికి తరలించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో రక్తపు గడ్డ ఏర్పడటం లేదా రక్తనాళం పగిలి రక్తస్రావం జరగడం వల్ల స్ట్రోక్ సంభవిస్తుంది. దీనివల్ల మెదడులోని సంబంధిత భాగానికి ఆక్సిజన్ సరఫరా నిలిచిపోయి మెదడు కణాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. సకాలంలో చికిత్స అందకపోతే శాశ్వత వైకల్యం ఏర్పడే అవకాశం ఉంది.స్ట్రోక్ హెచ్చరిక సంకేతాలు శరీరంలో ఒకవైపు అకస్మాత్తుగా బలహీనత లేదా తిమ్మిరి రావడం, మాట్లాడటంలో ఇబ్బంది, ముఖం ఒకవైపు వాలిపోవడం, కంటిచూపు మందగించడం, తలతిరగడం, శరీర సమతుల్యత కోల్పోవడం వంటి లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా సబ్ అరాక్నాయిడ్ హెమరేజ్ అనేది మెదడు చుట్టూ ఉన్న పొరల మధ్య రక్తస్రావం జరిగే ప్రమాదకరమైన స్ట్రోక్ రకం. బ్రెయిన్ అన్యూరిజం దీనికి ప్రధాన



కారణాల్లో ఒకటి అలాగే కరోటిడ్ ఆర్టరీల్లో రక్తనాళాల అడ్డంకులు ఏర్పడితే మెదడుకు రక్తప్రసరణ తగ్గి స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. అవసరాన్ని బట్టి వైద్యుల సూచనల మేరకు స్టెంటింగ్ వంటి చికిత్సలతో రక్తప్రసరణను మెరుగుపరిచే అవకాశం ఉంటుంది. అధునాతన వైద్యంతో మెరుగైన ఫలితాలు హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక స్ట్రోక్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. సకాలంలో పరీక్షలు నిర్వహించి స్ట్రోక్ రకాన్ని గుర్తించడం, అవసరమైన రోగులకు రక్తపు గడ్డను కరిగించే థ్రాంబోలైసిస్ మందులు అందించడం, ఎంపిక చేసిన ఇస్కీమిక్ స్ట్రోక్ రోగులకు మెకానికల్ థ్రాంబెక్టమీ చికిత్స నిర్వహించడం వంటి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపాయి.మెకానికల్ థ్రాంబెక్టమీ అనేది అత్యాధునిక, అతి తక్కువ కోతతో చేసే న్యూరోఇంటర్వెన్షనల్ చికిత్స. ఇమేజింగ్ సాంకేతికత సహాయంతో ప్రత్యేక పరికరాలను రక్తనాళాల ద్వారా మెదడులోని అడ్డంకి ఏర్పడిన ప్రాంతానికి చేర్చి రక్తపు గడ్డను తొలగిస్తారు. తద్వారా మెదడుకు రక్తప్రసరణను పునరుద్ధరించే అవకాశం ఉంటుంది. సరైన రోగులకు తగిన సమయంలో ఈ చికిత్స అందిస్తే కోలుకునే అవకాశాలు మెరుగుపడతాయని వైద్యులు వివరిస్తున్నారు.వైద్య నిపుణుల సూచనలు కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ భరత్ కుమార్ సూరిశెట్టి మాట్లాడుతూ స్ట్రోక్ అత్యవసర వైద్య పరిస్థితి అని, ఇందులో ప్రతి నిమిషం కీలకమని తెలిపారు. లక్షణాలను ముందుగానే గుర్తించి బాధితులను వెంటనే ఆసుపత్రికి తీసుకురావడం ద్వారా మెదడుకు జరిగే నష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం స్ట్రోక్ రకాన్ని బట్టి రక్తపు గడ్డను కరిగించే మందులు లేదా అధునాతన చికిత్సలను ఎంపిక చేస్తామని వివరించారు.కన్సల్టెంట్ న్యూరో అండ్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ సంకేత్ దాస్ మాట్లాడుతూ మెకానికల్ థ్రాంబెక్టమీ వంటి అధునాతన విధానాలు తీవ్రమైన ఇస్కీమిక్ స్ట్రోక్‌తో బాధపడుతున్న ఎంపిక చేసిన రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. న్యూరాలజిస్టులు, న్యూరోఇంటర్వెన్షనల్ నిపుణుల సమన్వయంతో సకాలంలో చికిత్స అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు.ఆసుపత్రి యాజమాన్యం విజ్ఞప్తి మలక్‌పేట్ యశోదా ఆసుపత్రిలో ప్రత్యేక నాడీ సంబంధిత వైద్య సేవలతో పాటు మెకానికల్ థ్రాంబెక్టమీ వంటి అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. పక్షవాతం లక్షణాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, లక్షణాలు కనిపించినప్పుడు ఇంటి చిట్కాలు, స్వీయ వైద్యం లేదా ఆలస్యం చేయకుండా వెంటనే వైద్య సహాయం పొందాలని ప్రజలకు సూచించారు.

పేద కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా భరోసా.

దమ్మపేట నవంబర్ 20 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక అండగా పథకం దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో బీమా నమోదు కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా దమ్మపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం బీమా నమోదు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబానికి ఆధారమైన పెద్ద వ్యక్తి ఆకస్మికంగా మరణిస్తే ఆ కుటుంబంపై ఆధారపడి జీవించే భార్య, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల్లో



కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటుతో పాటు జీవనాధార సమస్యగా మారుతుందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులను అర్థం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ప్రమాదాలు, అనారోగ్యాలు, ఇతర కారణాలతో ఆకస్మిక మరణాలు సంభవించినప్పుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. భార్యాభర్తల్లో ఒకరు బీమా చేయించుకుని మరొకరిని నామినీగా నమోదు చేసుకోవడం ద్వారా అనుకోని విపత్కర పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక రక్షణ లభిస్తుందని వివరించారు. ఈ పథకంపై పార్టీలకతీతంగా ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని, సామాన్య కుటుంబాలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి పలువురు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీమా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి కొల్లు దుర్గారావు, జి.పి.ఓ కుంజా పాపయ్య, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, చిన్నశెట్టి నాగలక్ష్మి, దాసరోజు సరిత, గ్రామస్తులు , చిన్నశెట్టి చిట్టిబాబు, ముక్తేశ్వరరావు, దాసరోజు రామారావు, బండ్ల లక్ష్మయ్య, రెవెన్యూ సిబ్బంది సోయం నాగేంద్రరావు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల బావుల్లో పూడికతీత పనులు చేపట్టాలి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి.

- న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివ నాయక్.

కారేపల్లి నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

ఉపాధి హామీ పథకం కింద రైతుల పంట పొలాల్లోని బావుల్లో పూడికతీత పనులు చేపట్టాలని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివ నాయక్ డిమాండ్ చేశారు . మండల కేంద్రమైన కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూ ప్రకృతి వైరీత్యాలు ఎల్ ని నో ప్రభావం కారణంగా వ్యవసాయ రంగంలో నెలకొంటున్న పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు ప్రస్తుత వ్యవసాయ పెట్టుబడులు పెరిగి సాగు ఖర్చులు భారంగా మారిన నేపథ్యంలో రైతులు తమ సొంత ఖర్చులతో వ్యవసాయ బావుల్లో పూడికతీత పనులు



చేపట్టే పరిస్థితిలో లేరని అన్నారు బావుల్లో పూడిక పేరుకుపోవడంతో నీటి నిలువ సామర్థ్యం తగ్గి నీ సాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి హామీ పథకం కింద రైతుల వ్యవసాయ బావుల్లో పూడికతీత పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ పనులను ఉపాధి హామీ పథకాల్లో భాగంగా అమలు చేయడం ద్వారా రైతులకు స్థానికంగానే ఉపాధి యువతకు రైతులకు కూలీలకు అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు రైతులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనా లో పాటు వ్యవసాయానికి ఉపయోగపడే పనులను ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు రైతుల సంక్షేమం వ్యవసాయ కార్మికుల ఉపాధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల బావుల్లో పూడికతీత పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అమ్మగూడెం గ్రామంలో ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.

- బీమా పథకంపై అర్హులైన ప్రతి ఒక్కరూ కి అవగాహన సదస్సు.
- ఎంపీడీవో ఎర్రయ్య.

నేలకొండపల్లి నవంబర్ 20 మీ వార్త ఆర్ సి:

నేలకొండపల్లి:మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామంలో ఇందిరమ్మ బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని అర్హులైన ప్రజలకు ప్రభుత్వ బీమా పథకంపై అవగాహన కల్పించడంతో పాటు, పథకంలో నమోదు చేసుకునే ప్రక్రియను చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఎర్రయ్య, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీవో శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పొట్ట లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎర్రయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకోవాలని, బీమా పథకం ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలు ఈ పథకంపై అవగాహన పెంచుకొని, నమోదు ప్రక్రియలో అధికారులకు సహకరించాలని కోరారు.



అలాగే గ్రామస్థాయిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి,వారికి పథకానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ నమోదు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్,ఎంపీవో శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ పొట్ట లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి హరీష్ కుమార్,పొట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం వైన్‌షాప్‌లో నిబంధనలకు తూట్లు.

- రెండు కౌంటర్ల మాయాజాలం.. వెనుక కౌంటర్‌లో అధిక ధరల దందా..
- బాటిల్, బీరుపై రూ.50 నుంచి రూ.100 వరకు అదనపు వసూళ్లు.
- ప్రశ్నిస్తే బెదిరింపులు.. నిద్రమత్తులో ఎక్సైజ్ శాఖ..

కరకగూడెం నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

కరకగూడెం మండల కేంద్రంలోని ఓ వైన్‌షాప్‌లో మద్యం విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా డబ్బులు వసూలు చేయడంతో పాటు, బెల్ట్‌షాపులకు యథేచ్ఛగా మద్యం సరఫరా చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య వినియోగదారుల జేబులకు చిల్లులు పెడుతున్న ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

రెండు కౌంటర్లు.. ఒకే షాపులో రెండు రకాల దందా!

వైన్‌షాప్‌లో ముందు ఒక కౌంటర్, వెనుక మరో కౌంటర్ ఏర్పాటు చేసి వేర్వేరు పద్ధతుల్లో మద్యం విక్రయాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముందు కౌంటర్‌లో తక్కువ డిమాండ్ ఉన్న బ్రాండ్లను మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారని, వినియోగదారులు తమకు కావాల్సిన బ్రాండ్ అడిగితే వెనుకవైపు ఉన్న మరో గదిలో లభిస్తుందని సిబ్బంది సూచిస్తున్నట్లు సమాచారం. దీంతో ఒకే వైన్‌షాప్‌లో రెండు కౌంటర్ల మాయాజాలం నడుస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.



ఒక బాటిల్, బీరుపై రూ.50 నుంచి రూ.100 అదనపు వసూళ్లు!

వెనుక కౌంటర్‌కు వెళ్లిన వినియోగదారులకు వారు కోరిన బ్రాండ్లు విక్రయిస్తూ ఒక్కో బాటిల్, బీరుపై ఎమ్మార్పీ ధర కంటే రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆగ్రహానికి కారణమవుతున్నాయి. ప్రభుత్వ ధరలను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తుండటంతో మందుబాబులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోతున్నారు. మద్యం కొనుగోలు చేయాలంటే అదనపు ధర చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



బెల్ట్‌షాపులకు భారీగా మద్యం సరఫరా?

వైన్‌షాప్ నుంచి చుట్టుపక్కల గ్రామాల్లోని బెల్ట్‌షాపులకు సైతం పెద్దఎత్తున మద్యం సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ వ్యవహారంపై అధికారులు దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ప్రశ్నిస్తే బెదిరింపులు.. అధికారుల పేరుతో హుకుం.

ఎమ్మార్పీ కంటే అధిక ధరలు ఎందుకు వసూలు చేస్తున్నారని సిబ్బందిని ఎవరైనా ప్రశ్నిస్తే దురుసుగా సమాధానమిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. 'నువ్వేంటి నాకు చెప్పేది? మా గురించి అధికారులందరికీ తెలుసు.. మేం చెప్పిందే వారు వింటారు' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోతున్నారు. దీంతో సామాన్యులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించలేని పరిస్థితి నెలకొందని అంటున్నారు.

నిద్రమత్తులో ఎక్సైజ్ శాఖ.. ముడుపుల అనుమానాలు.

ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులకు భారీగా ముడుపులు అందుతున్నాయా? అందుకే చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? అంటూ మందుబాబులు, స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా విచారణ జరగాల్సి ఉంది.

జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి.

కరకగూడెం వైన్‌షాప్‌లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యవహారాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. సదరు షాపుపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఎమ్మార్పీ ధరల అమలు, రెండు కౌంటర్ల నిర్వహణ, బెల్ట్‌షాపులకు మద్యం సరఫరా వంటి అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం వినియోగదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

19 పశువులను స్వాధీనం చేసుకున్న నేలకొండపల్లి ఎస్ఐ.

- అక్రమ రవాణా ముఠాపై నేలకొండపల్లి పోలీసుల ఉక్కుపాదం.
- ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరుగురు పట్టివేత.
- రెండు టాటా ఏస్ వాహనాలు స్వాధీనం.. 19 పశువులను కాపాడిన పోలీసులు.

నేలకొండపల్లి నవంబర్ 20 మీ వార్త ఆర్ సి:

నేలకొండపల్లి, పశువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు నేలకొండపల్లి పోలీసులు చేపట్టిన చర్యల్లో భాగంగా రెండు టాటా ఏస్ వాహనాల్లో పశువులను అక్రమంగా తరలిస్తున్న ఆరుగురిని పట్టుకున్నారు. వారి నుంచి రెండు టాటా ఏస్ వాహనాలతో పాటు 19 పశువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు నేలకొండపల్లి ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టాటా ఏస్ వాహనాల్లో పశువులను అక్రమంగా తరలిస్తున్న వ్యవహారాన్ని గుర్తించిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రెండు టాటా ఏస్ వాహనాలను గుర్తించి పరిశీలించగా, వాటిలో మొత్తం 19 పశువులను తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే వాహనాలను అదుపులోకి





తీసుకుని పశువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో మొత్తం ఆరుగురు వ్యక్తులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిలో నలుగురు డ్రైవర్లు, ఇద్దరు వాహన యజమానులు ఉన్నారు. నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. కళా శివ (20), గింజల వెంకట రమణ (23) డ్రైవర్లుగా, కొర్ర ప్రసాద్ (24), ఎర్ర వెంకట శివ (25) వాహన యజమానులుగా ఉన్నారు. వీరితో పాటు కోన సింహాద్రి (19), దాకారపు రమేష్ (19)లను కూడా ఈ కేసులో నిందితులుగా గుర్తించారు. వీరంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల పరిధిలోని బుచ్చిరాజుపేట, దేవరవరం తదితర గ్రామాలకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. పశువుల అక్రమ రవాణా వల్ల వాటి సంరక్షణకు, భద్రతకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున ఇలాంటి కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అక్రమంగా పశువులను తరలించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఎక్కడైనా పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ చర్యల్లో ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి ఉజ్వల బాటలు భవిష్యత్తుకి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

- విద్యార్థినులకు ఖమ్మం డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి సూచన.

నేలకొండపల్లి నవంబర్:20 మీ వార్త ఆర్ సి:

నేలకొండపల్లి విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని ఖమ్మం డివిజన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి సూచించారు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మాదకద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసం, మానసిక ఎదుగుదలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడటం వల్ల వ్యక్తులే కాకుండా వారి కుటుంబాలు సైతం తీవ్రంగా నష్టపోతాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మన భవిష్యత్తు





మన చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. మన జీవితాన్ని సరైన మార్గంలో మలుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని, మన భావి జీవితానికి మనమే రూపకర్తలమని అన్నారు. మాదకద్రవ్యాల ప్రమాదాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

అనంతరం విద్యార్థినులు 'మీలో ఎవరు కోటీశ్వరుడు' కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా సోమిరెడ్డి ఎదుర్కొన్న అనుభవాల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన ఆయన తన అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధానంపై పలు సూచనలు చేశారు. ముందుగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పరీక్ష సిలబస్‌ను పూర్తిగా అర్థం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు చదవడం ద్వారా సాధారణ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, గత ప్రశ్నపత్రాలు, మాక్ టెస్టుల ద్వారా నిరంతరం సాధన చేయాలని తెలిపారు. అపజయాలకు నిరాశ చెందకుండా పట్టుదల, ఆత్మవిశ్వాసంతో లక్ష్యం దిశగా ముందుకు సాగాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామయ్య, నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ వి. రమ్య, ఎస్ఐ వెంకన్నచందు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెల్లం శరత్ మరణించిన కేసులో నిందితుల అరెస్టు.రిమాండ్ కు తరలింపు.

భద్రాచలం నవంబర్ 20 మన మీ వార్త:



భద్రాచలం పట్టణంలో లాడ్జిలో గది కావాలని అడిగిన వ్యక్తులపై దాడికి పాల్పడి, తెల్లం శరత్ బాబు మృతికి కారణమైన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.

ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 16.11.2026వ తేదీన మృతుడు తెల్లం శరత్ బాబు వద్దకు అతని స్నేహితులు మరియు బంధువులైన కుర్సం నాగప్రశాంత్, కీసర కార్తీక్‌లు కలిసేందుకు భద్రాచలం వచ్చారు. వారు రాత్రి బస చేసేందుకు గది కోసం వెతుకుతూ, అదే రోజు రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో భద్రాచలం రామాలయం సమీపంలోని సత్యసాయి లాడ్జికి వెళ్లి గది కావాలని అడిగారు.

ఈ క్రమంలో లాడ్జి యజమాని ద్వార మణికంఠ మరియు లాడ్జి బాయ్ బర్ల వినయ్‌లు గది కేటాయింపు విషయంలో సదరు ముగ్గురు వ్యక్తులతో వాగ్వాదానికి దిగి, వారిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తెల్లం శరత్ బాబు తీవ్రంగా గాయపడి, రోడ్డుపై స్పృహ కోల్పోయి పడిపోయాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

ఈ ఘటనపై మృతుడి తండ్రి తెల్లం రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితులైన ద్వార మణికంఠ మరియు బర్ల వినయ్‌లను 20.11.2026వ తేదీన భద్రాచలం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రాచలం పట్టణ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రా నుంచి వస్తున్న రెండు ట్రాక్టర్లు ఉషిక పట్టివేత.

నేలకొండపల్లి నవంబర్ 20 మీ వార్త ఆర్ సి:



నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామంలో శుక్రవారం ఉదయం సమయంలో నేలకొండపల్లి పోలీసు వారు కొత్త కొత్తూరు గ్రామం నందు వాహనాల తనిఖీ చేస్తూ ఉండగా ఆంధ్ర నుంచి రెండు ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తుండగా పోలీసు వారు తనిఖీల భాగంగా కోనంగి రమేష్ తండ్రి వెంకటేశ్వర్లు, మేడ నాగరాజు తండ్రి వెంకన్న అను వారు ఇసుక ను రెండు ట్రాక్టర్లతో ఆంధ్రా నుంచి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను నేలకొండపల్లికి తరలిస్తుండగా కొత్త కొత్తూరు వద్ద పట్టుకొని, పంచనామ జరిపి సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయనైనది. ఆంధ్ర నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నేలకొండపల్లి ఎస్సై హెచ్చరించినారు.

ఎంగేజ్మెంట్, కార్యక్రమంలో పాల్గొన్న నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర, జిల్లా, కమిటీ మిత్ర బృందం.



కొత్తగూడెం నవంబరు 20 మీ వార్త ఆర్ సి:

నాయి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, చుంచుపల్లి మండల రుద్రంపూర్ ఎర్రగడ్డ ప్రాంత నివాసి మంతెన శాంతారావు, శ్రీమతి మంతెన అరుణ, దంపతుల ప్రథమ కుమారుడు మంతెన ప్రదీప్, ఇల్లందు ప్రాంతా నివాసులు శ్రీమతి శ్రీపతి సుజాత శ్రీపతి వీరస్వామి (లేటు) గార్ల ఏకైక కుమార్తె కుమారి కళ్యాణి లగ్న నిశ్చయ ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ అభ్యుదయ కవి, రచయిత, గాయకులు, నేషనల్, ఇంటర్నేషనల్, సాహిత్య పురస్కారాల గ్రహీత, తూముల శ్రీనివాస్ సింగరేణి డంపర్ ఆపరేటర్ మంతెన ప్రభాకర్, ప్రముఖ విప్లవ నాయకులు జంపాల యాకయ్య, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా నాయకులు దడిగల వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం శ్రేయోభిలాషి సింగరేణి ఎంప్లాయ్ మంతెన నరసయ్య, కురిమిళ్ళ కనకయ్య, మంతెన శ్రీనివాస్ మంతెన దుర్గ ప్రసాద్, ప్రముఖ సామాజిక రాజకీయ నాయకులు జక్కుల సత్యనారాయణ మండా సంజీవరావు, జోసఫ్, తదితరులు కాబోయే దంపతులను ఆశీర్వదించారు.

కామేపల్లి లో వైభవంగా కార్తీక ఏకాదశి ఉత్సవాలు.





కామేపల్లి నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

మండల కేంద్రమైన కామేపల్లి లోని హరిహర గురు మందిరంలో కార్తీక ఏకాదశి ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ ఆధ్వర్యంలో భక్తులు ఈ సందర్భంగా మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు,హనుమాన్ చాలీసా పారాయణం ను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ తోపాటు గొట్టుపర్తి నాగభూషణరావు, రఘు, రామకృష్ణ శాస్త్రి, నాగు బండి హనుమంతరావు, కేశగాని నాగయ్య, గాదే నాగయ్య, కోటగిరి రాము, గుగ్గిళ్ళ రవి, మనోజ్, పూర్ణాచారి, నాగేశ్వరరావు, మోసం ఐలయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎవరి ఆకలి తీరడం లేదో దేశానికి తెలుసు!

ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. పారిశ్రామికవేత్తలకు పన్ను రాయితీలు కల్పించినప్పటికీ ఉద్యోగుల జీతాలు పెంచడం, కొత్త ఉద్యోగాల కల్పనలో ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదన్న ప్రధాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. అసలు ఎవరి ఆకలి తీరడం లేదో దేశ ప్రజలకు తెలుసంటూ ఎక్స్ వేదికగా ఘాటు విమర్శలు చేశారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, కార్పొరేట్ రంగానికి కల్పిస్తున్న ప్రయోజనాలపై ప్రశ్నలు సంధించారు.

మోదీ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్

దిల్లీలో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) శతాబ్ది సదస్సులో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు. పారిశ్రామికవేత్తలపై ప్రధాని చేసిన వ్యాఖ్యలు వారి తప్పులను ఎత్తిచూపడం కాదని, ప్రభుత్వ వైఫల్యాలను బయటపెట్టినట్లుగా ఉన్నాయని విమర్శించారు.

బ్యాంక్ ఆఫ్ అమెరికాకు
హైదరాబాద్‌లో 8.28 కోట్ల అద్దె

హైదనాబాద్ : హైదరాబాద్ మహానగరం మరోసారి తన సత్తా చాటింది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు గమ్యస్థానంగా మారింది. ప్రపంచ బ్యాంకింగ్ దిగ్గజం బ్యాంక్ ఆఫ్ అమెరికా తమ భారత అనుబంధ సంస్థ బీఏ కంటిన్యూమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా హైదరాబాద్ మాదాపూర్‌లోని మైండ్ స్పేస్ సైబరాబాద్లో ఏకంగా 10,10,467 చదరపు అడుగులు 1 మిలియన్ స్క్వేర్ ఫీట్ కంటే ఎక్కువ) ఆఫీసు స్థలాన్ని లీజుకు తీసుకుంది. కె.రహేజా ఐటీ పార్క్ (మైండ్ స్పేస్ బిజినెస్ పార్క్) ఖీఇఐ)కు చెందిన బిల్డింగ్ నంబర్-1 గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 11 అంతస్తులు అంటే మొత్తం 12 ఫ్లోర్లను 12 సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకుంది. ఈ ఒప్పందం విలువ అద్దె రూపంలోనే సుమారు రూ.1450 కోట్ల నుంచి రూ.1500 కోట్ల వరకు ఉంటుందని ప్రాప్ స్టాక్ వెల్లడించింది. ఈ ఏడాది దేశంలో నమోదైన అతిపెద్ద ఆఫీస్ స్పేస్ లీజు ఒప్పందాల్లో ఒకటిగా నిలిచిన ఈ మెగా డీల్ పూర్తి వివరాలు తెలుసుకుందాం.రియల్ ఎస్టేట్ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్ స్టాక్ సెకరించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ప్రకారం మాదాపూర్ మైండ్ స్పేస్ సైబరాబాద్ బిల్డింగ్ నంబర్ 1లోని గ్రౌండ్ ప్లస్ 11 అంతస్తులలో మొత్తం 10,10,467 చదరపు అడుగుల ఛార్జబుల్ ఏరియా లీజుకు తీసుకున్నారు.ప్రతి చదరపు అడుగుకు నెలకు రూ.82 చొప్పున, ప్రారంభ నెలవారీ అద్దె రూ.8.28 కోట్లుగా, ఏడాదికి రూ.99.42 కోట్లుగా నిర్ణయించారు. ఈ లీజు కోసం బ్యాంక్ ఆఫ్ అమెరికా ఇప్పటికే రూ.49.72 కోట్లను సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించింది. ఒప్పందం ప్రకారం ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి 15 శాతం చొప్పున అద్దె పెంచనున్నారు. దీని ప్రకారం 12 ఏళ్లలో మొత్తం అద్దె రూ.1,450 నుంచి రూ.1500 కోట్లుగా ఉండనుంది.ఈ లీజు ఒప్పందం సెప్టెంబర్ 7, 2026 నుంచి అధికారికంగా ప్రారంభం కాగా, రెంట్ ఫ్రీ పీరియడ్ తర్వాత జనవరి 2027 నుంచి నెలవారీ అద్దె చెల్లింపులు మొదలవుతాయి. భవిష్యత్తులో దశలవారీగా మరో 5 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కూడా తీసుకునే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.2026లో దేశంలోని టాప్ ఆఫీస్ స్పేస్ లీజింగ్ ఒప్పందాల్లో హైదరాబాద్ అగ్రభాగన నిలుస్తోంది. ఇటీవల ఐటీ దిగ్గజం యాక్సెంచర్ హైదరాబాద్ హైటెక్ సిటీలో తమ జీసీసీ కోసం 10.17 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్థలం లీజుకు తీసుకుంది. ఇప్పుడు బ్యాంక్ ఆఫ్ అమెరికా కుదుర్చుకున్న 10.10 లక్షల చదరపు అడుగుల ఒప్పందం హైదరాబాద్ వాణిజ్య రియల్ ఎస్టేట్ చరిత్రలోనే రెండో అతిపెద్ద డీల్‌గా నిలిచింది. నైట్ ఫ్రాంక్ గణాంకాల ప్రకారం, 2026 తొలి 9 నెలల్లో హైదరాబాద్‌లో 13.1 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లీజింగ్ జరగగా అందులో 47 శాతం వాటా కేవలం జీసీసీలదే కావడం విశేషం.
ఐటీ ఉద్యోగులు, రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం10 లక్షల చదరపు అడుగులకు పైగా ఆఫీస్ స్పేస్‌లో సుమారు 10 వేల నుంచి 12 వేల మందికిపైగా టెక్నాలజీ, ఫైనాన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, డేటా అనలిటిక్స్ నిపుణులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కోకాపేట, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పరిసర ప్రాంతాల్లో నివాస గృహాలు, అద్దె ఇళ్లకు డిమాండ్ మరింత పెరుగనుంది.

మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ ఇళ్లపై
ఈడీ మెరుపు దాడులు.. అరెస్ట్ చేసే అవకాశం

ఖానాపూర్, హైదరాబాద్‌లలో ఉదయం నుంచే ముమ్మరంగా సాగుతున్న తనిఖీలు

రూ.40.96 కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు

ఖానాపూర్ నివాసం వద్ద రేఖను అరెస్ట్ చేసే అవకాశం

నిర్మల్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్‌కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ ఉదయం ఖానాపూర్‌తో పాటు హైదరాబాద్‌లోని ఆమె నివాసాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో ముమ్మర సోదాలు చేపట్టారు. ఖానాపూర్ మండలం సత్తెనపల్లి వద్ద రేఖానాయక్‌కు చెందిన ఏఆర్ఎస్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు ప్రభుత్వం మిల్లింగ్ నిమిత్తం ధాన్యాన్ని కేటాయించింది. అయితే, 2022-23, 2023-24, 2024-25 రబీ సీజన్లకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన ధాన్యంలో పెద్ద మొత్తంలో బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించకుండా పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీని విలువ మార్కెట్‌లో సుమారు రూ.40.96 కోట్లు ఉంటుందని పౌరసరఫరాల శాఖ గుర్తించింది. గత ఆగస్టు నెలలో విజిలెన్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో భారీగా ధాన్యం నిల్వలు మాయమైనట్లు తేలింది. దీనిపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఫిర్యాదు చేయడంతో ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. ఈ కేసు ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు తాజాగా రంగంలోకి దిగి సోదాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఖానాపూర్‌లోని రేఖానాయక్ నివాసం వద్ద విజిలెన్స్, స్థానిక పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. నివాసాల్లో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు, విచారణ అనంతరం ఆమెను అదుపులోకి తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

జల దోపిడీని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం
ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నల్లగొండ : పల్నాడు వాటర్ గ్రిడ్ పేరుతో నాగార్జునసాగర్ విజయపురి వద్ద, పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న జలాల తరలింపు వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. ఈ అంశంపై ఆయన నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. తాగునీటి అవసరాల పేరుతో జలదోపిడీకి తెరలేపుతూ రహస్యంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. గత ఎనిమిది నెలలుగా ఈ పనులు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం, విషయం తెలిసిన తర్వాత కూడా కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు నిద్రమత్తులో ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని, ఈ జలదోపిడీకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కృష్ణా నదీ జలాల విషయంలో విభజన చట్టాన్ని అమలు చేసి తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను తేల్చాలని కోరారు. తెలంగాణకు చెందిన బీజేపీ మంత్రులు, ఎంపీలు ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల' నినాదంతో సాధించుకున్న తెలంగాణలో జలదోపిడీని సహించేది లేదని, ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎనిమిది నెలలుగా పనులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వీర్లపాలెంలో ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులను అరెస్టు చేసి, పోలీసు బందోబస్తు మధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం అమానుషమని మండిపడ్డారు. గిరిజన, దళిత వర్గాలు నివసించే ప్రాంతాల సమీపంలో కాలుష్యకారక పరిశ్రమలను ఏర్పాటు చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఫార్మా కంపెనీల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. వీర్లపాలెంలో ఇథనాల్ పేరుతో నిర్మిస్తున్న పరిశ్రమను వెంటనే నిలిపివేసి, ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల జీవనహక్కులు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు.

సీఎం సభకు వెళ్లొస్తుండగా రెండు బస్సుల మధ్య నలిగి మహిళ మృతి..

5లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేసిన పొన్నం

సిద్దిపేట: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు హాజరై తిరిగి ఇంటికి వెళ్లేందుకు బస్సు ఎక్కుతున్న ఓ మహిళను మృత్యువు కబళించింది. బస్సు ఎక్కే క్రమంలో పక్క నుంచి మరో బస్సు రావడంతో రెండింటి మధ్య చిక్కుకుని ఆమె ప్రాణాలు కోల్పోయింది. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ కుటుంబంలో ఈ ఘటన తీరని విషాదాన్ని నింపింది. గురువారం సిద్దిపేటలో నిర్వహించిన ముఖ్యమంత్రి సభకు హుస్నాబాద్ మండలం నాగారం గ్రామానికి చెందిన కొమ్ము సారవ్వ (55) హాజరైంది. సభ ముగిసిన తర్వాత స్వగ్రామానికి వెళ్లేందుకు బస్సు ఎక్కుతుండగా ప్రమాదం జరిగింది. ఆమె ఎక్కుతున్న బస్సు పక్క నుంచి మరో బస్సు రావడంతో రెండు వాహనాల మధ్య ఇరుక్కుపోయింది. తీవ్ర గాయాలైన సారవ్వ అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. సారవ్వ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేది. ఆమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఇప్పటికే పేదరికంలో ఉన్న కుటుంబానికి ఆమె మరణం తీరని లోటుగా మారింది.

ఇందిరమ్మ జీవిత బీమా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా.

- కామేపల్లి ఎంపీడీవో సోంలాల్.

కామేపల్లి నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసానిస్తుందని ఎంపీడీవో ధరావత్ సోంలాల్, సూపరిండెంట్ తన్నీరు నరేందర్ అన్నారు. కామేపల్లి మండల పరిధిలోని ఆర్కే పురం, జోగ్గూడెం, సాతానిగూడెం, పొన్నెకల్లు, పింజరమడుగు, జగన్నాథ్ తండా తదితర పంచాయితీలలో శుక్రవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించా రు.అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ జీవిత బీమా పథకం ను ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టింది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కుటుంబ జీవిత బీమా పథకం ను నమోదు చేయాలని కోరారు. కుటుంబానికి ఆధారమైన పెద్ద వ్యక్తి ఆకస్మికంగా మరణిస్తే ఆ కుటుంబంపై ఆధారపడి జీవించే భార్య, పిల్లలు,ఇతర కుటుంబ సభ్యులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటా రని అన్నారు.ముఖ్యంగా పేద,మధ్యతరగతి కుటుం బాలలో కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని



లోటుతో పాటు జీవనాధారం సమస్యగా మారుతుందని అన్నారు. ఇలాంటి పరిస్థితులను అర్థం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ప్రమాదాలు, అనారోగ్యాలు, ఇతర కారణాలతో ఆకస్మిక మరణాలు సంభవించిన ప్పుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. భార్యాభర్తల్లో ఒకరు బీమా చేయించుకుని మరొకరిని నామినీగా నమోదు చేసుకోవడం ద్వారా అనుకోని విపత్కర పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక రక్షణ లభిస్తుందని వివరించారు. ఈ



కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,ఆయా పంచా యితీల కార్యదర్శులు వత్సవాయి రవికుమార్, రామ్ లాల్, నాగేందర్ బాబు,లావణ్య, వసంత, కిరణ్మయి, గోపిక, జిపి సిబ్బంది,వైద్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,ఈ పంచాయతీ ఆపరేటర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.కాగా డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో నమోదు కేంద్రాల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలలో ఏఎన్ఎంలు వెంకటరమణ,ఉషా, సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్.

- ఖమ్మం ఐ.యం.ఏ హాల్‌లో భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ విగ్రహావిష్కరణ.

- వైద్య రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.

ఖమ్మం నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి:

వైద్య వృత్తికి సేవాభావం, మానవత్వం, అంకితభావం ప్రాణమని చాటి చెప్పిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ అని పలువురు వైద్య ప్రముఖులు కొనియాడారు. వైద్య రంగానికి ఆయన అందించిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఖమ్మం నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో సాయంత్రం భారతరత్న, ప్రముఖ వైద్యులు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఖమ్మం ఐ.యం.ఏ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి ఐ.యం.ఏ ప్రతినిధులు, పలువురు ప్రముఖ వైద్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ కేవలం గొప్ప వైద్యుడు మాత్రమే కాకుండా, ప్రజారోగ్య పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన సేవామూర్తి అని అన్నారు. వైద్యరంగ అభివృద్ధికి, పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని వివరించారు. వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా మానవ సేవకు ఒక గొప్ప అవకాశంగా భావించి ప్రతి వైద్యుడు ఆయన



అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలు డాక్టర్ పాపూరి రాంబాబు, డాక్టర్ సబితలను ఐ.యం.ఏ సభ్యులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. వారి సేవాభావం ప్రశంసనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.యం.ఏ అధ్యక్షులు డాక్టర్ వి. విజయ్ కుమార్, ఖమ్మం ఐ.యం.ఏ అధ్యక్షులు డాక్టర్ కురపాటి హరి ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు, కోశాధికారి డాక్టర్ కురపాటి ప్రీతి, రాష్ట్ర నాయకులు డాక్టర్ పి. కిషన్, డాక్టర్ సంజీవ్ సింగ్ యాదవ్, డాక్టర్ పి. కాళి ప్రసాద్, డాక్టర్ టి.వి. శ్రీనివాస్, డాక్టర్ డి. శేఖర్ రెడ్డి, డాక్టర్ కె. నారాయణ రావు తదితర వైద్యులు పాల్గొన్నారు.డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జీవితం ప్రతి వైద్యుడికి ఒక గొప్ప పాఠం. వైద్యం అంటే కేవలం వ్యాధులను నయం చేయడం మాత్రమే కాదు, రోగికి ధైర్యాన్ని నింపడం, బాధిత కుటుంబానికి భరోసా కల్పించడం, సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం కూడా వైద్య వృత్తిలో అంతర్భాగమని ఆయన జీవితం నిరూపించింది. వైద్యుడి చేతిలోని



ఔషధం రోగి శరీరానికి ఉపశమనం కలిగిస్తే, ఆయన పలికే ఆత్మీయమైన మాట రోగి మనసుకు ధైర్యాన్ని ఇస్తుంది.నేటి సమాజంలో వైద్య రంగం అనేక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ, వైద్య సేవల్లో మానవీయ విలువలకు అత్యంత ప్రాధాన్యత ఉండాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడం, అత్యవసర సమయాల్లో స్పందించడం, రోగుల పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించడం ప్రతి వైద్యుడి బాధ్యతగా గుర్తించాలి.
డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ విగ్రహావిష్కరణ కేవలం ఒక విగ్రహాన్ని ఆవిష్కరించే కార్యక్రమం మాత్రమే కాదు. అది వైద్య సేవల పట్ల నిబద్ధతను, మానవత్వాన్ని, సమాజం పట్ల బాధ్యతను మరోసారి గుర్తుచేసే స్ఫూర్తిదాయక ఘట్టం. ఆయన ఆశయాలు వైద్య సమాజానికి దిక్సూచిగా నిలవాలని, ఖమ్మం వైద్యులు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఆయన సేవా వారసత్వాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా
కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం.





- భద్రాచలం పంచాయతీలో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు.

- రిజిస్ట్రేషన్‌కు రేషన్ కార్డు తప్పనిసరి.. అర్హులైన ప్రతి కుటుంబం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి -- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన.

భద్రాచలం నవంబర్ 20 మన మీ వార్త:

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలోని భద్రాచలం గ్రామ పంచాయతీలో శుక్రవారం రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి అనూషతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం సిద్దిపేటలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని,
అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇంటి పెద్దకు అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించి, ఆపద సమయంలో కుటుంబ సభ్యులకు భరోసా అందించేందుకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ, ప్రస్తుతం రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించిన వివరాలను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల నమోదుకు రేషన్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. రేషన్ కార్డు సంబర్ ఆధారంగా కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసి, కుటుంబంలో ఎవరి పేరుపై బీమా చేయించాలి, నామినీల వివరాలు, వారికి కేటాయించాల్సిన బీమా వాటాల శాతం తదితర అంశాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని వివరించారు.
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు తమ రేషన్ కార్డులతో సమీపంలోని రిజిస్ట్రేషన్ క్యాంపులకు హాజరై కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయించుకొని ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఎఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, పంచాయతీ ఈవో శ్రీనివాస్,తహసీల్దార్ రవికుమార్, గ్రామ పంచాయతీ ఈఓ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.